

19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 15 జనవరి 2026 పేజీలు 8


# నల్లచెరువు వద్ద కైట్ ఫెస్టివల్

## పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్‌పల్లిలోని నల్లచెరువు వద్ద నిర్వహిస్తున్న కైట్ ఫెస్టివల్‌ను హైడ్రా కమిషనర్ శ్రీ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలు తమ తల్లిదండ్రులతో కలిసి పెద్ద సంఖ్యలో నల్లచెరువుకు వచ్చి కైట్ ఫెస్టివల్‌లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. సంవత్సరం క్రితం నల్లచెరువులో ఉన్న ఆక్రమణలను హైడ్రా ద్వారా తొలగించామని, అనంతరం చెరువు అభివృద్ధి పనులు చేపట్టడంతోనే నేడు ఇక్కడ కైట్ ఫెస్టివల్ నిర్వహించే స్థాయికి చేరుకున్నామని కమిషనర్ తెలిపారు. ఇది చెరువు పునరుద్ధరణకు మిగతా 2లో

# నాంపల్లి నుమాయిష్‌లో నగర పోలీస్ స్టాల్ ప్రారంభం

## ప్రారంభించిన నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనార్–ఏసిబి మహిళా భద్రతా విభాగం అదనపు డి.జి.పి. చారు సిన్హా



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగరం సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే నుమాయిష్‌లో నగర పోలీసులు బుధవారం ఎంతో సందడి చేశారు. ప్రజలకు నిత్యం రక్షణ కల్పించే పోలీసులు వివిధ భద్రత అంశాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో నగర పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నుమాయిష్‌లో నగర పోలీస్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ పోలీస్ స్టాల్‌ను నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్, ఏ.సి.బి. మహిళా భద్రతా విభాగం అదనపు డి.జి.పి. చారు సిన్హాలు లాంఛనంగా పాల్గొని ప్రారం భించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి.సజ్జనర్ మాట్లాడుతూ హైదరాబాద్ అంటేనే చార్మినార్, బిర్యానీ తోపాటు నాంపల్లి నుమా యిష్‌కూడా నగర గుర్తింపులో ఒక భాగమని, 1938లో కేవలం పదుల సంఖ్యలో స్టాల్స్‌తో ప్రారంభించిన ఈ ప్రదర్శన,నేడు దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రదర్శనశా లగా ఏదిగిందని ఆయన చెప్పారు. 85 ఏళ్ళ చరిత్ర కలిగిఉన్న ఈ వేదిక జాతీయ సమైక్య తకు,గంగా–జమునా తహజిబ్ సంస్కృతికి అద్దంపడుతుందని ఆయన కొనియాడారు. పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే మిగతా 2లో

# సికింద్రాబాద్ బచావో



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సికింద్రాబాద్ బచావో కార్యక్రమంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్,ఎడ్ల హరిబాబు యాదవ్, ముఠాజైసింహ,బీఆర్ఎస్‌నేతలు పాల్గొన్నారు.

# కృష్ణా నగర్‌లో కలుషిత నీటి సరఫరా

## డ్రైనేజీ లీకేజీతో నరకం చూస్తున్న స్థానికులు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ పరిధిలోని కృష్ణా నగర్ ‘ఏ బ్లాక్ వాసులు గత వారం రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జైన్ టెంపుల్ సమీపంలోని (ఇంటి నెంబర్: 8–3–231/100/ఏ/1) ప్రాంతంలో డ్రైనేజీ పైపులు లీక్ కావడంతో, మురుగు నీరు మంచినీటి పైపుల్లో కలుస్తోంది. దీనివల్ల వస్తున్న నీరు దుర్వాసన వస్తుండటమే కాకుండా, నల్లగా మారుతోంది. గత వారం రోజులుగా ఈ సమస్య ఉన్నప్పటికీ, సంబంధిత మేనేజర్‌కు ఫిర్యాదు చేసినా ఎటువంటి స్పందన లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలుషిత నీరు తాగడం వల్ల కలరా, టైఫాయిడ్ వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా వాటర్ బోర్డ్ అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



# నాంపల్లి నుమాయిష్‌లో నగర పోలీస్ స్టాల్ ప్రారంభం












**మొదటి పేజీ తరువాయి :**

ఈ స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం వెనుకగల ముఖ్య లక్ష్యమన్నారు. ప్రధానంగా మహిళల రక్షణకోసం పనిచేస్తున్న షీ టీమ్స్ పనితీరు,ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలపట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలపై ఇక్కడ ప్రత్యేక అవగాహన కల్పిస్తామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా పోలీస్ స్టాల్స్‌కు తీసుకురావాలని, చిన్ననాటినుంచే వారికి రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలపట్ల తగిన అవగాహన కల్పిస్తే బాధ్యతయుతమైన పౌరులుగా ఏదుగుతారని ఆయన సూచించారు. రాత్రింబవళ్లు శ్రమిస్తున్న ట్రాఫిక్ విభాగం పనితీరును జాయింట్ సి.పి. జోయల్ డేవిస్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఏసిబి మహిళా భద్రతా అదనపు డి.జి.పి.చారు సిన్హా ప్రసంగిస్తూ ఉమెన్ సేఫ్ట్ వింగ్, భరోసా,షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ మహిలలకు భద్రతై తగిన భరోసా కల్పిస్తామన్నారు. సందర్శకులకు చట్టాలపై తగిన అవగాహన కల్పించడానికి ఇదోక మంచి వేదికఅని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఏగ్జిబిషన్ సోసైటీ ప్రతినిధులు ప్రత్యేకంగా నగర సి.పి.కి రూ.15లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ జాయింట్ సి.పి. డి. జోయల్ డేవీస్, డి.సి.పి.లు రాహుల్ హెగ్డే, జి. చంద్రమోహన్, వి. అరవింద్‌బాబు, లావణ్య నాయక్ జాదవ్,ఏగ్జిబిషన్ సోసైటీ ఉపాధ్యక్షులు సుకేష్‌రెడ్డి, కార్యదర్శి బి.ఎన్. రాజేశ్వర్, కోశాధికారి డా. ఎస్. సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లచెరువు వద్ద కైట్ ఫెస్టివల్




**మొదటి పేజీ తరువాయి :**

నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆరు చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, రానున్న రోజుల్లో హైదరాబాదులోని 20కు పైగా చెరువులను హైడ్రా ద్వారా పునరుద్ధరించేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని రంగనాథ్ వెల్లడించారు.నల్లచెరువులో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా అభివృద్ధి పనులు చేపట్టామని, వర్షపు నీరు చెరువులోకి సక్రమంగా చేరేందుకు ఇన్లెట్ సౌకర్యాన్ని, అదేవిధంగా ఔట్‌లెట్‌ను కూడా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. స్థానికుల నుంచి వస్తున్న అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుంటూ ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, యోగ ప్లాట్‌ఫాం, స్కేటింగ్ ట్రాక్, సైకిల్ ట్రాక్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అదేవిధంగా చెరువు పరిసరాల్లో ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి అడ్వర్టైజ్‌మెంట్ ద్వారా వచ్చే ఆదాయాన్ని చెరువు అభివృద్ధికి వినియోగించేలా ప్రణాళిక సిద్ధం చేశామని కమిషనర్ తెలిపారు. త్వరలోనే నల్లచెరువును అధికారికంగా ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్‌పల్లి మేజర్ న్యూస్: భోగభాగ్యాల భోగి, సుఖసంతోషాల సంక్రాంతి, కమ్మని వంటల కనుమ పండుగలు ప్రతి ఇంట ఆనందాన్ని వెల్లివిరియాలన్న ఆకాంక్షను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వ్యక్తం చేశారు. సంక్రాంతి పర్వదినాల సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.మకర సంక్రాంతి మన సంస్కృతిసంప్రదాయాలకు, సొంత గ్రామాలపై ఉన్న మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. పండుగ సంబరాలతో ప్రతి తెలుగు ఇంట శుభాలు, సుఖసంతోషాలు నెలవై ఉండాలని, ముఖ్యంగా రైతుల ఇళ్లలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్న భావనకు కట్టుబడి, దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అన్నదాతల సంక్షేమానికి కీలక చర్యలు చేపట్టినట్లు వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలిపారు. ప్రతి కుటుంబం భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సాంప్రదాయ వైభవంతో, ఆనందంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్టును ఖండిస్తున్నాం: టీయూడబ్ల్యూజే







హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎన్ టివి జర్నలిస్టులు దొంతు రమేష్, పరిపూర్ణ చారి, సుధీర్ లను అర్ధ రాత్రి పోలీసులు అరెస్టు చేయడాన్ని టీయూడబ్ల్యూజే పక్షాన తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులు గానీ, ఆ వార్త సంస్థ గాని నిరాధారమైన, అసత్య వార్త కథనాలు రాస్తే ఆ విషయంలో ఖండన కోరుకోవచ్చు అప్పటికీ వారు స్పందించకపోతే చట్ట పరమైన చర్యలు తీసుకోవచ్చు కానీ, ఇలా అర్ధరాత్రి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా వారిని అరెస్టు చేయడం సరైంది కాదు. ఈ ముగ్గురూ జర్నలిజంలో కొనసాగుతున్న సీనియర్ జర్నలిస్టులు. వీరి అరెస్టును తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల తీవ్రంగా ఖండిస్తుంది. ఇదే సమయంలో జర్నలిస్టులకు సంఘం తరఫున ఒక సూచన కూడా చేశారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారుల విషయంలో నిరాధారమైన వార్తలను ప్రసారం గాని, ప్రచురించవద్దని, ఆధారాలు ఉంటేనే వార్తలు వేయాలని, ముఖ్యశీగా ఎవరి వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వార్త కథనాలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా మీడియా సంస్థలదే. ఏది ఏమైనా జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం అర్ధరాత్రి పూట తీవ్రవాదుల అరెస్టు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదు. వెంటనే ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకొని అరెస్టు చేసిన జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టియుడబ్ల్యూజే అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, తెంజు అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ రమణ కుమార్, కోశాధికారి పి యోగానంద్, ఐజయు జాతీయ కార్యవర్గ సభ్యులు అవారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## డివిజన్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ప్రజలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, సంక్రాంతి పండుగను పతంగుల పండుగగా పేర్కొంటూ, ఇది ఆనందం, ఆహ్లాదంతో పాటు సూర్యరశ్మి ద్వారా ఆరోగ్యాన్ని కాపాడే విశిష్టతను కలిగి ఉందని అన్నారు. పతంగులకు దారం ఎంత ముఖ్యమో, పిల్లల జీవితాల్లో తల్లిదండ్రుల పాత్ర అంతే కీలకమని ఆయన వ్యాఖ్యానించారు.మూడు రోజుల పాటు కన్నుల పండువగా పతంగుల పండుగ సంబరాలు కొనసాగుతాయని, కుటుంబ సభ్యులు, ముఖ్యంగా పిల్లలతో కలిసి ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో పండుగ సంబరాల్లో పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సంప్రదాయాలను కాపాడుకుంటూ, భద్రతా నియమాలు పాటిస్తూ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## పీఏసీ చైర్మన్ గాంధీకి భోగి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, భోగి పర్వది నాన్ని పురస్కరిం చుకుని సీనియర్ నాయకులు పోతుల రాజేందర్, ఎల్లం నాయుడు, కాశి నాథ్ యాదవ్ తదితరు లు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసి భోగి పర్వదిన శు భాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఈ శుభాకాంక్షలను ప్రతి కుటుంబం భోగి, సంక్రాంతి పండుగలను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సురభి రమేష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ ప్రజలందరూ సంక్రాంతి పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఆదిత్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, జనని రెసిడెన్సీ అధ్యక్షులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురభి రమేష్ రావు ప్రజలకు హృదయపూర్వక సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మకర రాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణ పుణ్యకాలం ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి సమృద్ధిని నింపాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ సిరి సంపదలకు, భోగభాగ్యాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. భోగభాగ్యాలు ప్రసాదించే భోగి, ఆనందాన్ని పంచే సంక్రాంతి, కమ్మని సంబరాలతో కనుమఈ మూడు పర్వదినాలు కొత్త సంవత్సరంలో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు, కొత్త ఆశలు నింపాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలతో పాటు బంధువులు, మిత్రులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంప్రదాయాలను కాపాడుకుంటూ కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా భోగి సంబురాలు

**• ఆశీర్వాదాలు తీసుకున్న చిన్నారులు • కోలాహలంగా సంక్రాంతి షురూ...!**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కొత్త సంవత్సరం. ..తెలుగు వారి పెద్ద పండుగ... 'సంక్రాంతి'. తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగ సంబురాలు గురించి ఎంత చెప్పుకున్న తక్కువే. ఇప్పటికే చాలా చోట్ల మినీ సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. సంక్రాంతి పండుగ అంటే గంగిరెద్దులతో హరిదాసు కీర్తనలు, ఇళ్ళ ముంగిట రంగు రంగుల ముగ్గులు, తెల్లారు జామున భోగి మంటలు, సాయంత్రం భోగి పండ్ల





పండగ, పిండి వంటలు, గాలిపటాల ఎగర వేత, కోడిపందాలు అన్ని కలిసినదే సంక్రాంతి సంబురాలు. సూర్యుడు ధనస్సు నుంచి మకరంలోకి ప్రవేశించినప్పుడే మకర సంక్రాంతి.

ఈ పండుగను భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజుల పాటు జరుపుకుంటారు. ఇదే సమయంలో పంట చేతికొచ్చిన అన్నదాత కళ్లల్లో ఆనందం తెచ్చే సంబరమే సంక్రాంతి. ఈ పండుగకు ఒక రోజు ముందుగానే భోగి పండుగ వస్తుంది. ఈ పండుగ వేళ తెల్లవారు జామునే భోగి మంటల చుట్టూ చేరి ఆటలు, పాటల కార్యక్రమాలను జరుపుకున్నారుభోగి పండగ రోజున ఉదయమంతా భోగి మంటలతో సందడిగా గడిపితే..సాయంత్రం వేళలో చిన్నారుల తలపై భోగి పండ్లు పోసే కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ పిల్లలపై తల్లిదండ్రులు, చుట్టుపక్కల వారు చిన్నారుల తలపై భోగి పండ్లను పోసి ఆశీస్సులు అందజేశారు. ఇందులో భాగంగా మచ్చ వెంకటేశ్వరరావు, రాణి ఇంట తమ మనవరాళ్ళు, సాహితి,వి జయభాస్కర్ దంపతుల గారపట్టిలైన సమన్వీత, తన్వీవీ.. భోగి పండ్ల పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. మచ్చ నాగయ్య గారి కుటుంబ సభ్యుల వచ్చి కార్యక్రమంలో సందడి చేశారు. ఆ చిన్నారుల తల మీద భోగి పండ్లు పోసి తాత అమ్మమ్మ, తల్లిదండ్రులు,అందుబాటులో ఉన్న మచ్చ నాగయ్య కుటుంబ సభ్యులు వచ్చి ఆ చిన్నారులను ఆశీర్వదించారు. రేగు పండ్లతో పాటు అందులో బంతి, చేమంతి పూల రెక్కలు,నాణేలు వేసి హారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో మచ్చ భారతి, మచ్చ సత్యనారాయణ– రాధ, మచ్చ హరినాథ్ బాబు–వాణి, మచ్చ వెంకటేశ్వరరావు– రాణి , చావా సరోజని, చావా సత్యప్రసాద్ –రమణి, మచ్చ కిశోర్– దుర్గ,స్రవంతి– వినీత్, చావా శంకర్, నూతక్కి సరిత, నేహా, సూర్యతేజ (గున్నూ), కౌశిక్, మాన్విత, జూహీ తదితరులు పాల్గొన్నారు

## మియాపూర్ డివిజన్ ప్రజలకు ఉప్పలపాటి శ్రీకాంత్ సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి వేడుకలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని అన్నారు. సంక్రాంతి, కనుమ పర్వదినం నేపథ్యంలో అందరికీ సం తోషం, ఆరోగ్యాన్ని కలిగించాలని ఆయన ఆకాంక్షించారు. సకల సంపదలతో సంక్రాంతి పర్వది నాన్ని కుటుంబ సభ్యుల ంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.

## కెపిహెచ్‌బి డివిజన్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ప్రీతం రెడ్డి




కెపిహెచ్బి: కెపిహెచ్బి డివిజన్ ప్రజలందరికీ బీజేపీ కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్‌లోని ప్రజలంతా సుఖసంతోషాలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో, అపార ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. కెపిహెచ్బి డివిజన్‌లో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు సుఖశాంతులతో జీవిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ప్రీతం రెడ్డి తెలిపారు. తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పండుగలను ఐక్యతతో, ఆనందంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.


## గచ్చిబౌలి డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సంక్రాంతి ,కనుమ శుభాకాంక్షలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ ప్రజల కు కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి వేడుకలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని అన్నారు. సంక్రాంతి,కనుమ పర్వ దినం నేపథ్యంలో అందరికీ సంతోషం, ఆరోగ్యాన్ని కలిగిం చాలని ఆకాంక్షించారు.

## పండగ వేళ ఫ్రోజెన్ ఫుడ్‌కు హైదరాబాదీల ఓటు

**-గోద్రెజ్ యమ్మీజ్ స్టెమ్ 2.0 నివేదిక**




అమీర్ పేట,మేజర్ న్యూస్:పండుగ వేళ హైదరాబాదీలు ఫ్రోజెన్ ఫుడ్ కు ఎక్కువగా ఓటు వేస్తున్నారని గోద్రెజ్ యమ్మీజ్ స్టెమ్ 2.0 నివేదికలో వెల్లడైంది. సంస్థ నిర్వహించిన ఓ సర్వేలో 41 శాతం మంది ఫ్రోజన్ స్నాక్స్ ను ఎక్కువగా తింటున్నారని తేలింది.ఈ విషయమై గోద్రెజ్ యమ్మీజ్ ప్రతినిధులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ వచ్చిందంటే చిరు తిండ్లకు బాగా డిమాండ్ ఉంటుందన్నారు.ప్రతి ఇల్లు సందడిగా మారుతుందన్నారు.ఇంటి టెర్రస్ లు గాలి పటాలకు పోటీ కేంద్రాలుగా మారుతాయన్నారు. ఇటువంటి సందడిలో ఎక్కువ మంది వేగంగా,రుచికరంగా అయ్యే ఆహారాన్ని ఇష్టపడుతున్నారన్నారు .అందుకోసం ఫ్రోజెన్ ఫుడ్ ఎంపిక చేసుకోవడం నానాటికీ పెరుగుతోందన్నారు.వాటి వల్ల ఎక్కువ సేపు వంటకు సమయం పట్టకపోవడం కూడా ఒక కారణంగా పేర్కొన్నారు.వెంటనే తినగలిగే స్నాక్స్ లో ఫ్రోజెన్ ఫుడ్స్ తో పాటు మిఠాయిలు,మినీ మీల్స్ వంటి స్నాక్స్ సంక్రాంతి వేడుకల్లో చోటును ఆక్రమించుకున్నాయని వివరించారు.భోగి నుంచి ముక్కనుమ వరకు చిరుతిళ్లదే హవా అని ప్రకటించారు.

## చందానగర్ డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి వేడుకలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని అన్నారు. సంక్రాంతి,కనుమ పర్వదినం నేపథ్యంలో అందరికీ సంతోషం, ఆరోగ్యాన్ని కలిగించాలని మంజుల రఘునాథ్ రెడ్డి ఆకాంక్షించారు. సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని.ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితంలో నూతన కాంతి తీసుకరావాలని ఆకాంక్షించారు.ఈ పండుగ అందరికీ సంతోషాన్ని, ఆరోగ్యాన్ని,సంపదలను కలిగించాలని ఆశిస్తున్నాను అన్నారు.

## టిజిటీఏ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ తహసిల్దార్స్ అసోసియేషన్ (టిజిటీఏ) నూతన సంవత్సర డైరీని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల జే.ఏ.సి.చైర్మన్ వి.లచ్చిరెడ్డి నేతృత్వంలో టిజీటిఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాములు,ఇతర తహసిల్దార్ల సంఘం నాయకులుకల్సి ప్రత్యేకంగా సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డిని శాలువాకప్పి ఘనంగా సత్కరించి, నూతన సంవత్సరం డైరీని అందజేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలులోకి తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని మరింత పకడ్బందిగా అమలుచేసి,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంంగా రాష్ట్రంలోని తహసిల్దార్లందరికి ప్రత్యేకంగా నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు పి. రాధ,ప్రధాన కార్యదర్శి పాక రమేష్ ,సెక్రెటరి జనరల్ ఫూల్‌సింగ్ చౌహాన్, సి.హెచ్. శ్రీనివాస్,కార్యదర్శి సరిత తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ఉద్యోగుల సంఘం బలోపేతానికి కృషి చేయాలి

కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 14): ముదిరాజ్ సంఘం ఉద్యోగుల సంఘం బలోపేతానికి కృషి చేయాలని తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వం ఉద్యోగుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్ అన్నారు.తుక్కుగూడలోని ముదిరాజ్ భవన్‌లో రంగారెడ్డి జిల్లా సర్వసభ్య సమావేశంలో జిల్లా కార్యవర్గం సభ్యులు పాల్గొని నూతన క్యాలెండర్, సంఘం బలోపేతంపై చర్చించారు. నూతనంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ సన్నీళ్ళ బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా డాక్టర్ కొరివి బాలకృష్ణ ముదిరాజ్,సంయుక్త కార్యదర్శిగా ఎర్ర కృష్ణ ముదిరాజ్, ఎగ్జిక్యూటీవ్ సభ్యులుగా ఊరటి మహేష్ ముదిరాజ్‌లను ప్రకటించారు. ఈసందర్భంగా సంఘం తరపున నుండి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-I ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL MALKAJGIRI DISTRICT:AT: MALKAJGIRI**

O.S.No. 1033 of 2025

Between:
Sri. A S Durai & Others ...Plaintiffs
And
1. The Tahsildar Kapra (MRO)
2. All Concerned ... Defendants
To
D2) All Concerned ...Defendant No.2

NOTICE

Please take notice that the above named plaintiff i.e., A S Durai,H/o Smt Late Anuradha and S/o. Late Sri. A V Sita Raman, Aged: 73 years, Occ:NIL,2. Smt Deepa Vijay Kumar, W/O: Thiru.Vijay Kumar Sathyamurthi D/o A S Durai ,Aged: 39 years, Occ: Private Employee,3. Sri Dilip A Durai, S/0 A S Durai Aged: 35 years, Occ: Private Employee, All are R/o. Flat No : 201, Block 4, GKS Pride, Balaji Nagar Road, Near Swarnandhra Colony, Yapral, Jawaharnagar Kapra Mandal, Medchal Malkajgiri District, Telangana - 500087; has filed the above said suit against the defendants, 1) The Tahsildar, Kapra Mandal, Medchal Malkajgiri District, 2) All Concerned for legal heir status, declaring that they are the only legal heir of late Smt. Anuradha; vide O.S.No.1033 of 2025 on the file of the HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-I ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, Medchal Malkajgiri District: At: Malkajgiri, and the same is posted on 28/01/2026 at 10-30 A.M, for submitting your objections i.e., from third parties if any and also appearing either in person or through an advocate. If you fail to appear before the above said Hon'ble Court on that day the case will be decided on merits in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/ M/s. Smt. **D.SUJATHA, SRI.KRISHNA REDDY SRI.NAGARJAN** Advocates,
Off: Plot No.52 A, Endowment Colony Ramanthapur, Uppal Ma ndal, Medchal-Malkajgiri District-500013, 9989635004
Counsel for the Plaintiffs

## బిజెపి సీనియర్ నాయకుడు సిద్ధు మల్లేష్ అకాల మరణానికి ఘన నివాళులు

● మేడ్చల్--మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగ్ రావు ●ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర నాయకుడు కోరపాక అంజి మాదిగ



ఉప్పల్, జనవరి 14(సూర్య మేజర్ న్యూస్): బిజెపి సీనియర్ నాయకుడు సిద్ధు మల్లేష్ అకాల మరణం పట్ల బిజెపి మేడ్చల్--మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగ్ రావు, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర నాయకుడు కోరపాక అంజి మాదిగతో పాటు పార్టీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిద్ధు మల్లేష్ మృతదేహాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లెల నర్సింగ్ రావు మాట్లాడుతూ, "సిద్ధు మల్లేష్ పార్టీ కోసం, ప్రజల కోసం నిరంతరం అంకితభావంతో పనిచేసిన నాయకుడు. ఆయన అకాల మరణం బిజెపి పార్టీకి తీరని లోటు. ఈ దుఃఖ సమయంలో పార్టీ ఆయన కుటుంబానికి పూర్తి స్థాయిలో అండగా ఉంటుంది. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలి" అని తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకుడు కోరపాక అంజి మాదిగ మాట్లాడుతూ, "సిద్ధు మల్లేష్ సామాజికంగా అందరినీ కలుపుకొని ముందుకు నడిపిన వ్యక్తి. అణగారిన వర్గాల పట్ల ఆయనకు ప్రత్యేకమైన చిత్తశుద్ధి ఉండేది. ఆయన మరణం సమాజానికి పెద్ద నష్టం. ఆయన కుటుంబానికి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుంది" అని అన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో టేకులపల్లి రామచందర్, జంగం అశోక్, జంగం పరశురాం, మంగోలి శివ, అంజి కోరపాకతో పాటు పలువురు బిజెపి, టీఆర్ఎస్ నాయకులు పాల్గొని సిద్ధు మల్లేష్ సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు.

## ఘనంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం



ఉప్పల్, జనవరి14(సూర్య మేజర్ న్యూస్):ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని సీతారామ నిలయం, పీఎస్ రావు నగర్, అయ్యప్ప కాలనీ, భోజనపల్లిలో బుధవారం గోదా రంగనాథ స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భోజనపల్లి శ్రీనివాసాచార్యులు, సుందరాచార్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైదిక సంప్రదాయాలకు అనుగుణంగా సాగింది. తొలుత ఎదుర్కోళ్ల ఘట్టాన్ని వైదిక మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కళ్యాణ ఘట్టం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. దమ్మాయిగూడ, చీర్యాల, కీసర ఏరియా లతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి మరింత వైభవాన్ని చేకూర్చారు. ఈ సందర్భంగా సుందరాచార్య స్వామి మాట్లాడుతూ.. ధనుర్మాసం భక్తి, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్ర కాలమని పేర్కొన్నారు. ఈ మాసంలో గోదాదేవి రంగనాథ స్వామిని వివాహం చేసుకోవాలనే సంకల్పంతో నిర్వహించే పూజలు భక్తుల కోరికలను నెరవేర్చుతాయని తెలిపారు. గోదా రంగనాథ స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకోవడం వల్ల కుటుంబాల్లో శాంతి, సుఖసంతోషాలు నెలకొంటాయని, సమాజంలో ధార్మిక భావనలు మరింత బలపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ధనుర్మాస ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## పతంగులను ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో కలిసి ఆవిష్కరణ - నరేష్, శ్రీ గణేష్ టెంపుల్ ట్రస్ట్ బోర్డ్ మెంబర్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గం లోని వార్డు నెం.2 కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్ శ్రీ గణేష్ టెంపుల్ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఆధ్వర్యంలో, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ చిత్ర పటాలతో పతంగులను ప్రత్యేకంగా తయారు చేయించారు. బుధవారం భోగి పండుగ సందర్భంగా తుకారాం గేట్ లోని తన నివాసం వద్ద ఎమ్మెల్యే శ్రీ గణేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆ పతంగులను ఆవిష్కరించి, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్, నయీం, రఫిక్, శ్రీ హరి, గఫార్, యూసుఫ్ బాను, బాల్‌రాజ్, షాహెద్, తౌఫీక్, యూసుఫ్, జహంగీర్, సీను గౌడ్, బ్రహ్మయ్య, నాజర్, సాయి, వేణు, శంకర్, కరట రాజు, మహేష్, బాద్షా, రహీం, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు సారంగపాణి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కూరపాటి రామరాజు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సంక్రాంతి సందర్భంగా సికింద్రాబాద నియోజకవర్గం చెందిన సీనియర్ నాయకులు కూరపాటి రామరాజు నాయకత్వంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మేకల సారంగపాణికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానం చేసారు. ఈ సందర్భంగా కూరపాటి రామరాజు మాట్లాడుతూ నిస్వార్ధంగా ప్రజా సేవ చేస్తున్న ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో నిరంతరం పోరాటం చేస్తున్న సారంగపాణి ప్రధాన కార్యదర్శితో పాటు మరో అత్యున్నతమైన పదవులు అధిరోహించాలని తెలిపారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి మాట్లాడుతూ వాటికి అంకితభావంతో శక్తి వంచన లేకుండా పని చేస్తానని బీజేపీ అధికారంలోకి తీసుకురావడమే ప్రధాన ధ్యేయం అని అన్నారు. మీ సన్మానం నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తుందని మీ అందరి ఆదరాభిమానాలు ఎప్పటికీ ఇలాగే ఉండాలని సారంగపాణి అన్నారు. అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# వైఎంసిఏలో భోగిమంటలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పారిశుద్ధ్య కార్మికులు వైఎంసిఏ చౌరస్తాలో భోగిమంటలు వేసి ఉత్సాహంతో ఆడిపాడరు. ఈ సందర్భంగా వారు ప్రజలంతా భోగభాగ్యాల తో, ఆనందోత్సాహాలతో జీవితాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ లు సిహెచ్ సోమయ్య , సతీష్ చంద్ర , కే మధు , పి. అర్జున్, కే శ్రీనివాస్, ఎం శ్రీనివాస్, కే కామేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు



## శేరిలింగంపల్లి డివిజన్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి వేడుకలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని అన్నారు. సంక్రాంతి,కనుమ పర్వదినం నేపథ్యంలో అందరికీ సంతోషం, ఆరోగ్యాన్ని కలిగించాలని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆకాంక్షించారు. సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితంలో నూతన కాంతి తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ పండుగ అందరికీ సంతోషాన్ని,ఆరోగ్యాన్ని,సంపదలను కలిగించాలని ఆశిస్తున్నాను అన్నారు.

## సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలిపిన జగదీశ్వర్ గౌడ్,పూజిత గౌడ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి ప్రజలకు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్,హాఫీజ్ పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి వేడుకలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని వారు ఆకాంక్షించారు .సంక్రాంతి,కనుమ పర్వదినం నేపథ్యంలో అందరికీ సంతోషం, ఆరోగ్యాన్ని కలిగించాలని పాండురంగారెడ్డి ఆకాంక్షించారు.సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితంలో నూతన కాంతి తీసుకరావాలని ఆకాంక్షించారు.

## ఆలయాలు ప్రత్యేక పూజలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 14 : ధనుర్మాసం సందర్భంగా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి నేతృత్వంలో పురాతనమైన విఠల వెంకట ఆలయంలో తుల్జా భవాని, విఠలుడు, లక్ష్మీ వెంకటేశ్వర స్వామి లకు ప్రత్యేక పూజలు చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ధనుర్మాసం హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మాసాలలో ఒకటన్నారు. ఆలయాలలో పూజ చేస్తే పుణ్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో వరలక్ష్మి శర్మ , అమర నాథ్ శర్మ, అమూల్య, అభినవ్, లలిత శర్మ, కృష్ణ వేణి పాల్గొన్నారు.

## ప్రశాంతినగర్‌లో అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్

### ఇద్దరు అరెస్ట్

కూకట్ పల్లి మేజర్ న్యూస్: ప్రశాంతినగర్‌లో అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తూ ప్రమాదానికి కారణమైన షేక్ సాదత్ అలీ, సోను కుమార్ సింగ్ ను కూకట్ పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వీరు సిలిండర్ నుండి మరో దానికి గ్యాస్ మారుస్తుండగా మంటలు చెలరేగి, సిలిండర్ పేలింది. సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే స్పందించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. పోలీసులు భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాల కోసం జాగ్రత్త చర్యలు చేపడతామని తెలిపారు.

# ఐనవోలు మల్లన్నస్వామి సేవలో మల్లన్న, మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సంక్రాంతి,భోగి పండుగను పురస్కరించుకుని మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు బుధవారం తెలంగాణ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయ బద్ధంగా ఐనవోలు మల్లన్నస్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐనవోలు మల్లన్న స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు, ఎమ్మె ల్యేలకు వేదోక్త అర్చనతో ఆశీర్వచనాలు అందజేశా రు. అనంతరం ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిలు మాట్లాడు తూ...స్వామివారి కృపతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, శాంతి, సుఖసమృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో నరేందర్ రెడ్డి, ఎల్.ఎన్.ఎస్. రెడ్డి, వంగ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## సంక్రాంతి పండగను ఘనంగా జరుపుకోండి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మన సంస్కృతి, సంప్రదా యాలను భావి తరాలకు తెలియజేయడానికి పండుగలను ఘనంగా జరుపుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి సూచించారు. కొత్త ఏడాది ఆరంభంలోనే వచ్చే తెలుగు వారి సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకో వాలన్నారు. ముఖ్యంగా యువత పతంగులు ఎగుర వేసే టప్పుడు ప్రాణాంతకంగా మారుతున్న చైనా మాంజను వినియోగించవద్దని ఆయన సూచించారు. సంక్రాంతి పర్వ దినాన్ని పురస్కరించుకుని మంగళవారం గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతయాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి భోగి, సంక్రాంతి, కనుమ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ బీ.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, ఉత్సాహం నింపే పర్వదినమని పేర్కొన్న ఆయన, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఈ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాడిపంటలతో పల్లెలు కళకళలాడాలని, రైతులు సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఉపాధి నిమిత్తం నగరాలకు వచ్చిన ప్రజలు తమ పుట్టిన ఊర్లకు వెళ్లి సంప్రదాయబద్ధంగా సంక్రాంతి పండుగను జరుపుకుని, తిరిగి నగరానికి క్షేమంగా చేరుకోవాలని సూచించారు. సంక్రాంతి పండుగ సమాజంలో ఐక్యతను పెంపొందించి, ప్రతి కుటుంబానికి కొత్త ఆశలు, శుభఫలితాలు తీసుకురావాలని అన్నారు.

# భరత్ నగర్‌లో గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం

### దైవిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సద్భావన, సామరస్యాన్ని పెంపొందిస్తాయి వడ్డేపల్లి రాజేశ్వరరావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం భరత్ నగర్ కాలనీలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానంలో గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య స్వామివారి కళ్యాణోత్సవం జరగగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

ఈ దైవిక కార్యక్రమానికి తూము శైలేష్ కుమార్ దంపతుల ఆహ్వానం మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గారు హాజరై గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గారిని శాలువాతో ఘనంగా సన్మానించగా, వేద పండితులు మంత్రోచ్చారణలతో ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపే పవిత్రోత్సవమని అన్నారు. ఇలాంటి దైవిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సద్భావన, సామరస్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయాల్లో నిర్వహిస్తున్న హైదరాబాద్ ఆయన అన్నారు.భరత్ నగర్ కాలనీలోని శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానం భక్తులకు ఆధ్యాత్మిక ఆశ్రయంగా నిలుస్తోందని ప్రశంసించిన ఆయన, ఈ కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, నిర్వాహకులు భక్తులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా శ్రీ గోదారం గణనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం, శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో బుధవారం అత్యంత వైభవోపేతంగా శ్రీ గోదారం గణనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ గ్రామ పెద్దలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు ఏకమైతే అధికారం మనదే

**- సిపిఐ పాటల సిడి ఆవిష్కరణ సభ**

**- సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి**




హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ : కమ్యూనిస్టులంతా ఏకమైతే అధికారం చేపట్టడం అసాధ్యమేమి కాదని, ఇందుకు కలిసికట్టుగా ముందుకు సాగుదామని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి వామపక్ష పార్టీలకు పిలుపునిచ్చారు. ఈనెల18 న ఖమ్మంలో నిర్వహించనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపిఐ శత వసంతాల ప్రస్థానం సందర్భంగా తెలంగాణ అభ్యుదయ రచయిత సంఘం (అరసం) ఆధ్వర్యంలో కవి గడ్డమీది చంద్రమోహన్ గౌడ్ రచించిన " చలో ఖమ్మం" ఆరు గీతాలతో కూడిన సిడిని పల్లా వెంకట రెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్ లో బుధవారం అరసం కార్యనిర్వాహక కార్యదర్శి కెవిఎల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు కందిమళ్ల ప్రతాప రెడ్డి, ఉజ్జని రత్నాకర్ రావు, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, ప్రముఖ సినీ దర్శకులు బాజ్జీ, పాటల రచయిత గడ్డమీది చంద్రమోహన్ గౌడ్, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస్, ఎ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వల్లీ ఉల్లా ఖాద్రీ, అరసం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు సుదర్శన్, ప్రజానాట్య మండలి నాయకులు పి. వెంకటచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ నాడు జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో సిపిఐ, ప్రజా సంఘాలు సముచిత స్థానాన్ని పోషించారని పేర్కొన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలన్న నినాదంతో మొక్కవోని దీక్షతో ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ ఉద్యమ చరిత్రతో గడ్డమీది చంద్రమోహన్ గౌడ్ పాటలను రచించడం అభినందనీయమన్నారు. కందిమళ్ల ప్రతాప రెడ్డి మాట్లాడుతూ అక్షర జ్ఞానం లేని ప్రజల్లో తమ పాటలు, రచనల ద్వారా చైతన్యం నింపిన ఘన చరిత్ర ఇప్టా, ప్రజానాట్య మండలిదేనని అన్నారు. బాజ్జీ మాట్లాడుతూ కొంత మంది దోపిడీదారులకు, పెట్టుబడిదారులకు నిలయమైన సినీ రంగంలో నిలదొక్కుకుని మొక్కవోని దీక్షతో తనకు పోరాటం చేసే శక్తిని ఇచ్చింది ప్రజానాట్యమండలేనని అన్నారు. కార్యక్రమంలో గాయకులు డాక్టర్ సూర్యప్రకాశ్, ఆరెల్లి రవి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో ధనుర్మాసోత్సవములలో భాగంగా ఉపాలయమైన శ్రీ కోదండ రామాలయములో వేంచేసి యున్న శ్రీ గోదా రంగనాయక స్వామి వార్ల కళ్యాణోత్సవము మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. కల్యాణ మహోత్సవములో ఆలయ కార్యనిర్వాహణాధికారి యన్ లావణ్య దంపతులు, ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ, ధర్మకర్తలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవము వీక్షించిన భక్తులకు ఉచిత ప్రసాదము, మంచినీరు ఏర్పాటుతో పాటు, కళ్యాణోత్సవ రుసుము చెల్లించిన దాతలకు, శ్రీ స్వామి వారి ప్రసాదములు, శేష వస్త్రములు, అన్నప్రసాదము లు అందజేశారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న సామాజిక కార్యకర్త చేపూరి శంకర్

▶▶ రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిన చిన్నారికి మెరుగైన వైద్య సేవలందించిన శంకర్ ▶▶ వైద్య సేవల అనంతరం ఖర్చులకు 5 వేల ఆర్థిక సహాయం అందజేసిన శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఇబ్రాహింపట్నం నియోజకవర్గం శేరిగూడ లోని కవిత రైస్ మిల్‌లో పని చేస్తున్న సుశీల కూతురు సోనాలి కుమారి సెప్టెంబర్ 24న రోడ్డుపై వెలుతుండగా ప్రమాద వశాత్తు ప్రమాదం జరిగి కాలు విరిగింది. స్థానికులు ఆమెను స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రమాద విషయం తెలుసుకున్న మదర్‌థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ వెంటనే ఆసుపత్రికి చేరుకొని వైద్య ఖర్చులు భరించి మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తీసుకొని వెళ్లి కాలు సర్జరీ చేయించారు. 110 రోజులుగా చిన్నారి యోగ క్షేమాలు దగ్గరుండి చూసుకున్నారు. చిన్నారి పూర్తిగా కోలుకున్నాక బుధవారం చిన్నారిని కలిసి ఇతర ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి వైద్య సేవలు అందించాలని కేంద్ర ప్రభుత్వం చేసిన సూచన మేరకు మానవ సేవే మాధవ సేవ అని, మదర్ చూపిన బాటలో నడుస్తూ తన వంతుగా చిన్నారికి అండగా ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. బీహార్ నుండి పొట్ట కూటి కోసం సుశీల కుటుంబం రైస్ మిల్ లో పని చేస్తున్నారని, భవిష్యత్‌లో చిన్నారికి ఏ అవసరం ఉన్నా తన వంతుగా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక వార్డు మెంబర్ ఎల్లాపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన నాటి నుండి నేటి వరకు చిన్నారి సోనాలి కుమారికి చేపూరి శంకర్ అండగా ఉండడం గొప్ప విషయం అన్నారు. మనిషిలో స్వార్థం పెరిగిన నేటి సమాజంలో శంకర్ లాంటి వ్యక్తులు ఉండడం అరుదు అన్నారు. చిన్నారి తల్లి మాట్లాడుతూ మా కూతురికి వైద్య సేవలు చేపించి మాకు అండగా ఉన్న చేపూరి శంకర్ కు తాము ఎల్లప్పుడు రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో బాలరాజు, సురేష్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులు మధ్య సంక్రాంతి పండుగ జరుపుకోవాలి



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : కుటుంబ సభ్యులు మధ్య ఆనందోత్సాహాలతో సంక్రాంతి పండుగ రోజున వేడుకలు జరుపుకోవాలని తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ అగర్వాల్ కోరారు. బుధవారం అగర్వాల్ సమాజ్ మలక్ పేట యూత్ శాఖ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ అగర్వాల్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు పల్లెల్లో కుటుంబాల మధ్య జరిగే ఈ వేడుకలు ఆప్యాయత అనుబంధాలను మరింత పెంచుతాయని అన్నారు. అనంతరం నిర్వాహకులు అనిరుధ్ గుప్తా ను ఘనంగా సన్మానించారు.

# 'సంక్రాంతి వచ్చిందే తుమ్మెద'

అలరించిన సినీసంగీత విభావరి!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః హేమాంజనేయులు-ఆనందలక్ష్మి(వ్యవస్థాపకులు, ఢీ భారతీయ మణి ఫౌండేషన్), దేవేందర్‌గౌడ్(ఆనందలహరి సంస్థ నిర్వాహకులు) ఆధ్వర్యంలో సంక్రాంతి వచ్చిందే తుమ్మెద-శీర్షికన సినీసంగీత విభావరి జరిగింది. ఆనందలక్ష్మి మాట్లాడుతూ తన మాతృమూర్తి ఢిల్లీ భారతీయమణి పేరుమీద సంస్థను ప్రారంభించామన్నారు. అనాథ పిల్లల చదువుల కోసం ఈ సంస్థ పనిచేస్తుందని తెలిపారు. కళాకారులను ఈ సంస్థ పోత్సహిస్తుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా సమాజసేవకురాలు పి. అంజనీకుమారి హాజరై సంస్థ ఆశయాలను, చేస్తున్నసేవలను అభినందించారు. సంస్థ అంజనీకుమారిని ఆత్మీయంగా సత్కరించింది. ఢీ భారతీయమణి అధినేత ఆనందలక్ష్మిని అంజనీకుమారి కీర్తించారు. అభినందనలు తెలిపారు. పాటలను పాడిన ఔత్సాహిక గాయనీ గాయకులను సత్కరించారు. ఇందునయన, జాలాస్మిత,యామిని ప్రియలను సత్కరించారు. సంక్రాంతిని పురస్కరించుకున ఈ కార్యక్రమం జరిగింది. ఔత్సాహిక గాయనీ గాయకులు పాడిన పాటలు మధురంగా సాగాయి. ఈమేరకు నిర్వాహకులు ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# గాలిపటాల పంపిణీ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః గాంధీనగర్ డివిజన్ అరుంధతి నగర్‌లో బాలలకు గాలిపటాలను పంపిణీ చేసారు. డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఏ.వినయ్‌కుమార్ బాలలకు మోడీ బొమ్మ ఉన్న గాలిపటాలను అందించారు. శ్రీకాంత్ దామోదర్, ఎం.ఉమేశ్,సత్తిరెడ్డి, ప్రకాశ్‌యాదవ్ ఆనందరావు, కుమార్, నీరజ్,రాజ్‌కుమార్ ,జిడీరాజు , శ్రీనివాస్‌గౌడ్ -తదితర బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# ఎన్జీఓస్‌కాలనీ 8 వ రోడ్‌లో గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో భోగి మంటలు

▶▶ ప్రజలకు భోగ భాగ్యాలు, కొత్త కాంతులు రావాలని విజయ్‌నేత ఆకాంక్ష

▶▶ కాలనీల వాసులకు గద్దె విజయ్ నేత సంక్రాంతి శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ ఎన్జీఓస్‌కాలనీ 8 వ రోడ్‌లో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో బుధవారం ఉదయం బోగిమంటలు వేశారు. ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ బోగ భాగ్యాలను అందించే భోగి, కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి, కనుమ పండుగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలన్నారు. ముత్యాల ముగ్గులో విరిసిన గొబ్బిలి, బందువులు, మిత్రుల సరదాల సందడి, పిండి వంటలు దండిగా పూజలు, బోగి మంటలు, బొమ్మల కొలువులు, రేగి పండ్లతో చిన్నారుల దివించగ సరికొత్త సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా ఆయన ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దె విజయ్‌నేత, భానుప్రియ, రామ్‌చరణ్, లాస్య, భార్గవి, అరణ్య, రాజు, భరత్, మణికంఠ, రామారావులు పాల్గొన్నారు.

# భోగి భాగ్యాలను అందించి, సంక్రాంతి కొత్త కాంతులను తీసుకురావాలి

▶▶ కనుమ పండుగను ప్రజలంతా సంతోషంగా, ఆనందోత్సవాలతో విజరుపుకోవాలి ▶▶ కాలనీల వాసులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన నేనావత్ సూర్యనాయక్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః నూతన సంవత్సరంలో మొదటి పండుగ సంక్రాంతి సందర్భంగా అందరికి మంచి జరగాలని, ఆ భగవంతుడి ఆశీర్వాదంతో కోరికలన్ని నెరవేరాలని అందరి కలయికతో పండుగ సంతోషంగా జరుపుకోవాలని శ్రీ గాయత్రినగర్ కాలనీ సంక్షమ సంఘం అధ్యక్షులు , బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ ఇంజాపూర్ బంజార వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్ తెలిపారు. దేదీప్య మానంగా వెలిగే భోగి మంటలు, కొత్త వెలుగులు నింపాలని తయన ఆకాంక్షించారరు. ఆశావహ దృక్పథంతో సాగే ప్రజల ఆలోచనలు సాకారం కావాలని, ఈ పండుగ అందరికి శుభ ఫలితాలు తీసుకువాలన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శివారు ప్రాంత కాలనీ వాసులకు బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు నేనావత్ సూర్య నాయక్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## చైనా మాంజా ప్రమాదాలపై యూత్ కాంగ్రెస్ అవగాహన కార్యక్రమం



కూకట్ పల్లి మేజర్ న్యూస్:ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రమాదాలకు కారణమవుతున్న గ్లాస్ కోటెడ్ చైనా మాంజాను నిషేధించిన నేపథ్యంలో, ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా కూకట్ పల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

కూకట్ పల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి సలీం నాయకత్వంలో మూసాపేట్ వై జంక్షన్ పరిధిలో, ద్విచక్ర వాహనదారుల సమక్షంలో చైనా మాంజా వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రహదారులపై ప్రయాణించే వాహనదారులకు చైనా మాంజా కారణంగా జరుగుతున్న ప్రమాదాలను వివరించి, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎండి సలీం మాట్లాడుతూ, చైనా మాంజా వల్ల ఇప్పటికే అనేక ప్రాణ నష్టాలు, గాయాలు సంభవించాయని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిషేధ నిర్ణయానికి కొనుగోలుదారులు, వ్యాపారస్తులు పూర్తి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ముఖ్యంగా చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు చైనా మాంజాను పూర్తిగా విస్మరించి, సంప్రదాయ పద్ధతుల్లో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అప్రమత్తత పాటిస్తూ కుటుంబ సభ్యులతో ఆనందంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ యూత్ అధ్యక్షులు ఎండి ఆమీర్, వైస్ ప్రెసిడెంట్ సాయిరాంతో పాటు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సాగర్ కాంప్లెక్స్ ఫేస్ -1లో భోగి మంటలు

సంక్రాంతి కొత్త కాంతులు తీసుకురావాలన్న కౌలె జగన్నాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ లో గల సాగర్ హౌజింగ్ కాలనీ ఫేస్ -1 లో బుధవారం ఉదయం కాలనీ వాసులంతా ఒక చోట చేరి భోగి మంటలు వేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులంతా సుఖ శాంతులతో ఉండాలని, పండుగ తెలుగు ప్రజలలో కొత్త కాంతులు నింపాలని ఈ సందర్భంగా అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆకాంక్షించారు. ప్రజలందరికి ఆయన సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగర్ కాంప్లెక్స్ ఫేస్ - 1 కాలనీ అధ్యక్షులు చీమర్ల కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, రాజేశ్వర్, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీ మధు, వినయ్ తదితరులు పాల్గొని బోగి మంటలు వేశారు.

# ఓల్డ్ నేరేడ్ మెట్‌లో యుజీడీ, సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కార్పొరేటర్ శ్రవణ్ ఓల్డ్ నేరేడ్ మెట్ లో దాదాపు 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను బుధవారం కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలు గా పెండింగ్ లో ఉన్న పనులన్నీ శరవేగంగా పూర్తి చేస్తున్నానని తెలిపారు. వాటర్ వర్క్స్ అధికారుల నిర్లక్ష్యం వల్ల అనేక ప్రాంతాల్లో నేటికి డ్రైనేజీలు ఇంక పొంగి పొర్లుతున్నా యన్నారు. దాదాపు 20 సంవత్సరాల ముం దు వేసిన పురాతనమైన భూగర్భ డ్రైనేజీల ను ఇప్పటి అవసరాలకు అనుగుణంగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకు లు రమేష్, నందుయాదవ్, మాధవ్, మహి ధర్ రెడ్డి, రాంచందర్, కిషన్, ప్రభాకర్, కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన పేదలకు గృహజ్యోతి పథకం అమలు చేయాలి: కార్పొరేటర్ శ్రవణ్
గృహజ్యోతి పథకంలో భాగంగా అర్హులైన పేద కుటుంబాల వారందరికీ ఉచితంగా విద్యుత్ సరఫరా అందజేయాలని మల్కా జిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. మారుతీనగర్ లో ఆయన, ట్రాన్స్ కో డి.ఈ అన్వర్ పాషాతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మారుతీనగర్ లో ప్రమాదక రంగా ఉన్న కరెంట్ పోల్స్ సమస్యను స్థాని కులు ఫిర్యాదు చేయడంతో, కార్పొరేటర్ స్పందించారు. వెంటనే విద్యుత్ అధికారు లను కాలనీకి పిలిపించి కరెంట్ పోల్స్ ను తొలగింపచేశారు. అదే విధంగా ఈ కాలనీలో వేలాడుతున్న కరెంట్ వైర్లను సరిచేయాలని కార్పొరేటర్ శ్రవణ్, అధికారులకు సూచించా రు. ఈ కార్యక్రమంలో డిఇ అన్వర్ భాష, ఏఈ గోపాల్, హరినాథ్ గౌడ్, ఆనంద్, జయ కృష్ణ,కోటి, శంకర్,అంజి, అనిల్, యాక తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రుల సంక్షేమానికి కృషి చేస్తా : మేకల రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గంగపుత్రుల సంక్షేమానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రాముయాదవ్ అన్నారు. బుధవారం గౌతంనగర్ డివిజన్ కు చెందిన గంగపుత్ర సంఘం నాయకులు, సాయినగర్ లోని కార్పొరేటర్ కార్యాలయా నికి వచ్చి, వారి సమస్యలను బీఆర్ఎస్ నేత మేకల రాముయాదవ్ దృష్టికి తీసుకు వచ్చా రు. దీనికి సానుకూలంగా స్పందించిన మేకల రాముయాదవ్ మాట్లాడుతూ మీ సమస్యల ను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు.

# బిజెపి సీనియర్ నాయకుడు సిద్ధు మల్లేష్ అకాల మరణానికి ఘన నివాళులు

**-మేడ్చల్‌మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నరసింహారావు    - ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర నాయకుడు కోరపాక అంజి మాదిగ**



ఉప్పల్, జనవరి 14(సూర్య మేజర్ న్యూస్):బిజెపి సీనియర్ నాయకుడు సిద్ధు మల్లేష్ అకాల మరణం పట్ల బిజెపి మేడ్చల్‌మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నరసింహారావు, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర నాయకుడు కోరపాక అంజి మాదిగతో పాటు పార్టీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిద్ధు మల్లేష్ మృతదేహాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మల్లెల నరసింహారావు మాట్లాడుతూ,"సిద్ధు మల్లేష్ పార్టీ కోసం, ప్రజల కోసం నిరంతరం అంకితభావంతో పనిచేసిన నాయకుడు. ఆయన అకాల మరణం బిజెపి పార్టీకి తీరని లోటు. ఈ దుఃఖ సమయంలో పార్టీ ఆయన కుటుంబానికి పూర్తి స్థాయిలో అండగా ఉంటుంది. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలి" అని తెలిపారు.
అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకుడు కోరపాక అంజి మాదిగ మాట్లాడుతూ, "సిద్ధు మల్లేష్ సామాజికంగా అందరినీ కలుపుకొని ముందుకు నడిపిన వ్యక్తి. అణగారిన వర్గాల పట్ల ఆయనకు ప్రత్యేకమైన చిత్తశుద్ధి ఉండేది. ఆయన మరణం సమాజానికి పెద్ద నష్టం. ఆయన కుటుంబానికి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుంది" అని అన్నారు.ఈ నివాళి కార్యక్రమంలో టేకులపల్లి రామచందర్, జంగం అశోక్, జంగం పరశురాం, మంగోలి శివ, అంజి కోరపాకతో పాటు పలువురు బిజెపి, టీఆర్ఎస్ నాయకులు పాల్గొని సిద్ధు మల్లేష్ సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసి మంజూరు బాధిత కుటుంబానికి ఊరట




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్‌కు చెందిన మచ్చ నరేష్ బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా పెరిలాసిస్‌కు గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ప్రభుత్వం నుంచి సహాయం అందింది.బాధితుడి సోదరుడు మచ్చ సురేష్, కూకట్ పల్లిలోని గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కార్యాలయాన్ని సంప్రదించగా, ఆయన సహకారంతో టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి (ఎల్ ఓ స)కి దరఖాస్తు చేయించారు.ప్రభుత్వ పెద్దల సహకారంతో బాధిత కుటుంబానికి రూ.1 లక్ష 50 వేల రూపాయలు ద్వారా మంజూరు అయ్యాయి. ఈ సహాయానికి సంబంధించిన లేఖను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ చేతుల మీదుగా బాధితుడి భార్య సౌజన్య , తల్లి ముత్తమ్మ కి అందజేశారు.ఈ సందర్భంగా బాధితుని భార్య తల్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కి తమకు అందిన సహాయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం నుంచి ఇలాంటి సహాయాలు అవసరమైన కుటుంబాలకు పెద్ద ఊరటగా నిలుస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు.

సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ సాయి నగర్ కాలనీలో భోగి మంటలు సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. కాలనీ వాసులు పాల్గొని ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకున్నారు.,... కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్



## కేపీహెచ్‌బి రమ్యగ్రౌండ్‌లో వైభవంగా భోగి మంటలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేపీహెచ్బీ కాలనీ 3వ ఫేజ్‌లోని రమ్యగ్రౌండ్‌లో తెల్లవారుజామున భారీ ఎత్తున భోగి మంటల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన కాలనీ వాసులతో రమ్యగ్రౌండ్ భక్తిపండుగ వాతావరణంతో కళకళలాడింది. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఈ భోగి మంటల వేదికను సుమారు 10 అడుగుల విస్తీర్ణం, 30 అడుగుల ఎత్తుతో నిర్మించడంతో కార్యక్రమానికి ప్రత్యేక వైభవం అద్దింది. సంప్రదాయ పూజా కార్యక్రమాలు నిర్వహించి, నైవేద్యాన్ని భోగి మంటలకు సమర్పించారు. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా కుటుంబ సమేతంగా ప్రజలు పాల్గొని భోగి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, హిందూ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా నిరంతరంగా భోగి మంటల కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు, ప్రధాన కార్యదర్శి కాముని నర్సింహారెడ్డి, జాయింట్ సెక్రటరీ వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, రమ్యగ్రౌండ్ మిత్రబృందం సభ్యులు అయినంపూడి శివ సత్యనారాయణ, మోర్ల రామకృష్ణ, షేక్ సత్తార్, కొల్లా శంకర్, ఎలమంచిలి వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, బండారుపల్లి శ్రీనివాసరావు, ముప్పాళ్ల సాంబశివరావు, గౌరవరపు హనుమంతరావు, రఘురామ్, లింగినేని భాను, పెండేల వెంకట కోటేశ్వరరావు, గోనెల దొరబాబు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో కాలనీ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అల్విన్ కాలనీ డివిజన్‌లో ఘనంగా భోగి వేడుకలు

**భోగి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక.. సతీష్ రావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శిల్ప బృందావనం కాలనీలో భోగి పండుగను సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామునే కాలనీ వాసులంతా కలిసి భోగి మంటలు వేసి పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు.
పాత వస్తువులను మంటల్లో వేసి, పాత ఆలోచనలను విడిచిపెట్టి కొత్త ఆశయాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని కాలనీ ప్రజలతో కలిసి భోగి మంటలు వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భోగి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, సమాజంలో ఐక్యతను పెంపొందించే పండుగగా భోగి నిలుస్తుందని అన్నారు. ఇలాంటి వేడుకలు ప్రజల మధ్య సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని భోగి పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

## కూకట్ పల్లి ఘనంగా శ్రీ గోదా రంగనాయక కళ్యాణ మహోత్సవం





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి గ్రామం లోని శ్రీ పట్టాభి సీతా రామ చంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ గోదా రంగ నాయక కళ్యాణ మహోత్సవం భక్తుల మధ్య ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సతీమణి లక్ష్మీబాయి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వివేకానంద నగర్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు స్థానిక భక్తులతో కలిసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కళ్యాణోత్సవం భక్తుల్లో భక్తి పారవశ్యాన్ని నింపింది. భోగి పండుగ సందర్భంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ప్రజల మధ్య ఐక్యత, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని మరింత పెంపొందించిందని భక్తులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, అర్చకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ పాపిరెడ్డి కాలనీలోవ ఘనంగా భోగి పండుగ

## కదిలి వచ్చి భోగి మంటలు వేసిన కాలనీ వాసులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఎల్బీనగర్ నియోజకవర్గం సాహెబ్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ గాయత్రినగర్ కాలనీలో బోగి పండుగను బుధవారం తెల్లవారుఝామున శుభకరమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాలనీ అధ్యక్షులు ఐ. సాంబయ్య, జనరల్ సెక్రటరీ రవినాయక్, వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీను నాయక్, ఖజానాదారు రమేష్, రమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మమత, ఉమారాణి, రవికుమార్ జయరాం,దేవాలయ ఉపాధ్యక్షులు అమర్‌సింగ్, దవాలయ జాయింట్ సెక్రటరీ శివశంకర్, హుస్సేన్, కాలనీ పెద్దలు అనిల్, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు,వినోద్, శిరీష,ఘాసీరామ్, సురేష్‌లతో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలకు మరింత వైభవం చేకూర్చారు. ఈ సందర్బంగా సంప్రదాయ భోగి మంటలు వెలగించి, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేస్తు ఆనందోత్సవాలతో పండుగను జరుపుకున్నారు. పిల్లలు, యువకులు, మహిళలు, వృద్దులు, అందరు సమానంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని ఉత్సాహంగా మార్చారు. సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకుంటూ నిర్వహించిన ఈ వేడుకలు అందరికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే కాలనీ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని బోగి వేడుకలను నిర్వహించిన విధానం ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. కాలనీ వాసుల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం, స్నేహభావం ఈ కార్యక్రమం ద్వారా మరింత బలపడిందని నాయకులు అభిప్రాయపడ్డారు. చివరగా ఇలాంటి పడుగులు సమాజంలో సాంస్కృతిక విలువలను పెంపొందించడమే కాకుండా ప్రజల మధ్య సౌహార్యాన్ని, శాంతిని పెంచుతాయని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలను కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.

# మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో అరుదైన ఘనత

## శస్త్రచికిత్స లేకుండానే 'పోంటైన్ క్యావెర్నోమా'కు విజయవంతమైన చికిత్స

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మెదడులోని అత్యంత సున్నితమైన కీలకమైన భాగంలో ఏర్పడిన అరుదైన, ప్రమాదకరమైన రక్తనాళాల గడ్డ అయిన పోంటైన్ క్యావెర్నోమా కేసును, ఎటువంటి ఓపెన్ సర్జరీ లేకుండానే, ఆధునిక స్టీరియోటాక్టిక్ రేడియోసర్జరీ సాంకేతికతతో మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు విజయవంతంగా చికిత్స చేశారు. నల్లగొండ కు చెందిన 57 ఏళ్ల అంబటి రాములు కొంతకాలంగా వస్తువులు రెండేసిగా కనిపించడం (డబుల్ విజన్), కంటి కదలికలు మందగించడం వంటి లక్షణాలతో బాధపడుతూ మెడికవర్ ఆసుపత్రిని ఆశ్రయించారు. వైద్యులు నిర్వహించిన ఎమ్‌ఆర్‌ఐ బ్రెయిన్ స్కాన్‌లో, మెదడులోని 'పాన్స్ అనే అత్యంత కీలక భాగంలో రక్తనాళాల అసాధారణ నిర్మాణం వల్ల ఏర్పడిన క్యావెర్నోమా గడ్డతో పాటు రక్తస్రావం (హెమరేజ్) ఉన్నట్లు గుర్తించారు. ఫాన్స్‌అనేది శ్వాసక్రియ, గుండె పనితీరు, నాడీవ్యవస్థ నియంత్రణ వంటి ముఖ్యమైన విధులను నిర్వహించే భాగం. ఈ ప్రాంతంలో శస్త్రచికిత్స చేయడం అత్యంత ప్రమాదకరమై, ప్రాణాపాయం కలిగించే అవకాశం ఉన్నందున, వైద్యులు ప్రత్యామ్నాయ చికిత్సపై దృష్టి




సారించారు. వైద్య బృందం సమగ్రంగా పరిశీలించిన అనంతరం, డా. కంద్ర ప్రశాంత్, కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ నేతృత్వంలో రోగికి స్టీరియోటాక్టిక్ రేడియోసర్జరీ చికిత్సను నిర్ణయించారు. అత్యాధునిక చికిత్స -- ఎస్ ఆర్‌ఎస్ ఇది పూర్తిగా కోతలేని శస్త్రచికిత్స. అత్యంత ఖచ్చితత్వంతో రేడియేషన్ కిరణాలను నేరుగా గడ్డ ఉన్న ప్రాంతానికే పంపి, చుట్టుపక్కల ఉన్న ఆరోగ్యకరమైన మెదడు కణజాలాన్ని కాపాడుతూ చికిత్స చేస్తారు. రోగికి మొత్తం 5 విడతల్లో (ఫ్రాక్షన్లు) గ్రే రేడియేషన్‌ను (ప్రతి విడతకు 5 గ్రే చొప్పున) అందించారు. ఈ చికిత్స పూర్తిగా అవుట్‌పేషెంట్ విధానంలో నిర్వహించబడింది. చికిత్స పూర్తైన రోజునే రోగిని ఆరోగ్య స్థిరత్వంతో ఇంటికి పంపించారు. ఈ సందర్భంగా డా. కంద్ర ప్రశాంత్ మాట్లాడుతూ, "పాన్స్ వంటి లోతైన అత్యంత కీలకమైన మెదడు భాగాల్లో ఉన్న క్యావెర్నో మాలకు శస్త్రచికిత్స చేయడం చాలా రిస్క్‌తో కూడుకున్నది. అటువంటి సందర్భాల్లో ఎస్‌ఆర్‌ఎస్ సురక్షితమైన, ప్రభావవంతమైన చికిత్స. రాములు కేసులో ఈ విధానం అద్భుత ఫలితాలను ఇచ్చింది. ప్రస్తుతం ఆయనకు కొత్తగా రక్తస్రావం జరగలేదు, ఆరోగ్యం పూర్తిగా స్థిరంగా ఉందని తెలిపారు. చికిత్స అనంతరం రాములు వేగంగా కోలుకుని, ప్రస్తుతం సాధారణ జీవితం గడుపుతున్నారు. ఫాలో-అప్ పరీక్షల్లో కూడా ఎటువంటి కొత్త రక్తస్రావ లక్షణాలు లేవని వైద్యులు తెలిపారు. ఈ కేసు ద్వారా, లోతైన శస్త్రచికిత్సకు ప్రమాదకరమైన మెదడు వ్యాధులకు ఆధునిక రేడియేషన్ చికిత్సలు ఎంతగానో ఉపయోగపడతా యన్న విషయం మరోసారి రుజువైంది అని మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ యాజమాన్యం పేర్కొంది.

# పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ చేతుల మీదుగా చిన్నారులకు పతంగుల పంపిణీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాపి రెడ్డి నగర్ బస్తీ అధ్యక్షులు శ ఊట్ల చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పతంగుల (గాలిపటాల) పంపిణీ కార్యక్రమం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని చిన్నారులకు పతంగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పతంగులు ఎగురవేసే సమయంలో పిల్లలు తప్పనిసరిగా కనీస భద్రతా జాగ్రత్తలు పాటించాలని, స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా బిల్డింగ్ డాబాలపై, పిట్టగోడల వద్ద అత్యంత జాగ్రత్త వహించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పతంగులు ఎగురవేయాలని తెలిపారు. అలాగే ప్రమాదాలకు దారితీసే చైనా మాంజాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించకూడదని ఆయన స్పష్టంగా సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహులు ముదిరాజ్, పేర్ని ధర్మారావు, ఏ. ప్రభాకర్, రాపోల్ తిరుపతిరెడ్డి, పి. శంకర్ రెడ్డి, తాటికిరణ్, వనం ఆంజనేయులు, ఎం. కనకా రెడ్డి, గోపాల్, శ్యామల నర్సిరెడ్డి, దాకూరు తిరుపతిరెడ్డి, హెచ్. రాజు రెడ్డి, మల్లేష్ మేస్త్రి, గజేంద్ర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ, ఐలయ్య, వెంకటేష్, మల్లికార్జున్, లక్ష్మారెడ్డి, ప్లంబర్ యాదగిరి, చింటూ తదితరులు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు పీఏసీ చైర్మన్ ,శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి వేడుకలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని అరెకపూడి గాంధీ ఆకాంక్షించారు.సంక్రాంతి,కనుమ పర్వదినం నేపథ్యంలో అందరికీ సంతోషం, ఆరోగ్యాన్ని కలిగించాలని అరెకపూడి గాంధీ ఆకాంక్షించారు.ప్రజలందరూ భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితంలో నూతన కాంతి తీసుకరావాలని ఆకాంక్షించారు.

# రెయిన్‌బో విస్టాస్ రాక్ గార్డెన్‌లో ఘనంగా భోగి మంటల వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భోగి పర్వదినాన్ని పురస్కరిం చుకుని రెయిన్‌బో విస్టాస్ రాక్ గార్డెన్‌లో భోగి మంటల వేడుకలను సంప్ర దాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునే కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని భోగి మంటలు వెలిగించి పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా రెయిన్‌బో విస్టాస్ రాక్ గార్డెన్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, భోగి మంటలు, సంక్రాంతి ముగ్గులు మన సంస్కృతిసాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా భవిష్యత్ తరాలకు సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే అవకాశం కలుగుతుందని తెలిపారు. సంప్రదాయాలను కొనసాగించడం ద్వారా సమాజంలో ఐక్యత, సాంస్కృతిక చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బండి మధుసూదన రెడ్డి, ఉపాధ్యక్షులు కృపాకర్ రెడ్డి, సభ్యులు కుమార్, సురేందర్ రెడ్డి, రామకృష్ణ, బొల్లం వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, అరవింద్, జయంత్ తో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072